ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



5 జయశంకర్ భూపాలపల్లి

మంగళవారం 25 మార్చి 2025

రంజాన్ వేళలు
ఇఫ్తార్: 6:34 (మంగళవారం సాయంత్రం)
సహర్: 4:54 (బుధవారం ఉదయం)



'ఆంధ్రజ్యోతి' కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రాలో ప్రథమ విజేతను ఎంపిక చేస్తున్న వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్, అనంతరం విజేతకు ఫోన్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న సీపీ

ప్రథమ విజేత : అడవాల సదానందం, పాకాల రోడ్, నర్సంపేట, వరంగల్ జిల్లా. ఫోన్ : 81870 43818



కూపన్ డ్రా తీసి ద్వితీయ విజేతను ఎంపిక చేస్తున్న వరంగల్ కలెక్టర్ సత్యశారద, అనంతరం విజేతకు ఫోన్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్

ద్వితీయ విజేత : వామిక కేరాఫ్ తక్కళ్లపల్లి సోమేశ్వర్‌రావు, జయశ్రీ టాకీస్ పక్కన, నర్సంపేట, వరంగల్ జిల్లా. ఫోన్ : 93953 50233



లక్కీడ్రాలో తృతీయ విజేత కూపన్ తీస్తున్న బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అనంతరం విజేతకు శుభాకాంక్షలు తెలుపుతున్న బల్దియా కమిషనర్

తృతీయ విజేత : దేశగాని అధర్వ కృష్ణ కేరాఫ్ వెంకటయ్య, విజయ మిల్క్ సెంటర్, తొర్రూరు, మహబూబాబాద్ జిల్లా. ఫోన్ : 98497 95972

వ్యవస్థకు, ప్రజలకు.. వారధులు పత్రికలు

దమ్మున్న వార్తలతో ప్రజలపక్షాన నిలుస్తున్న 'ఆంధ్రజ్యోతి'

- కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రాలో సీపీ సన్‌ప్రీత్‌సింగ్
- హాజరైన వరంగల్ కలెక్టర్ సత్యశారద, మునిసిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- డ్రా తీసి విజేతలను ప్రకటించిన సీపీ, కలెక్టర్, మునిసిపల్ కమిషనర్

మడికొండ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : వ్యవస్థకు, ప్రజల కు మధ్య పత్రికలు వారధుల్లాంటివని, నిత్యం ప్రజలకు వాస్తవాలు చేరవేయాలని, అలా దమ్మున్న వార్తలతో 'ఆంధ్రజ్యోతి' ప్రజల పక్షాన నిలుస్తోందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ కితాబిచ్చారు. 'ఆంధ్రజ్యోతి' 22వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు మరింత చేరువయ్యే లా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రా కార్యక్రమం సోమవారం సాయంత్రం హనుమ కొండ జిల్లా మడికొండలోని యూనిట్ కార్యాలయంలో సంద డిగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, వరంగల్ కలెక్టర్ సత్యశారద, వరంగల్ నగరపాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే హాజరయ్యారు. ఈ క్రమంలో వారు 'ఆంధ్రజ్యోతి' నాలుగు నెలలుగా నిర్వహించిన వేలాది కూపన్ల నుంచి లక్కీ డ్రా ద్వారా విజేతలను ఎంపిక చేశారు. ఉమ్మడి జిల్లా ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు నేరుగా వారే ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సీపీ సన్‌ప్రీత్ సింగ్ ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రథమ విజేతను ఎంపిక చేయగా, వరంగల్ కలెక్టర్ సత్యశారద ద్వితీయ విజేతను, బల్దియా కమిషనర్ అశ్వినితానాజీ వాకడే తృతీయ విజేతను ఎంపిక చేశారు. ఇదే క్రమంలో మరో 100మంది కన్సొలేషన్ విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' వరంగల్ బ్రాంచ్ మేనేజర్ వర్ధినేని రఘుపతిరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా, వారిని ఆకట్టుకు నేలా 'ఆంధ్రజ్యోతి' దమ్మున్న కథనాలు, వార్తలను ప్రచురి స్తోందన్నారు. కేవ లం వార్తలను ప్రజలకు చేరవేయడమే కాకుండా పాఠకుల కు ఇలా లక్కీడ్రా ద్వారా బహుమతులు అందజేయడం అభినందనీయమన్నారు. వ్యవస్థకు, ప్రజలకు మధ్య వారధి లా పనిచేస్తూ పత్రికలు సమాజంలో మరింత చైతన్యం తీసుకురావాలని ఆకాంక్షించారు.



'ఆంధ్రజ్యోతి' కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రా కార్యక్రమంలో మాట్లాడుతున్న 'ఆంధ్రజ్యోతి' వరంగల్ బ్రాంచ్ మేనేజర్ వర్ధినేని రఘుపతిరావు, వేదికపై సీపీ సన్‌ప్రీత్‌సింగ్, కలెక్టర్ సత్యశారద, బల్దియా కమిషనర్ అశ్వినితానాజీ వాకడే, 'ఆంధ్రజ్యోతి' వివిధ విభాగాల ఇన్‌చార్జ్‌లు

వరంగల్ కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ 'ఆంధ్రజ్యోతి' ఇప్పటికే తెలుగు వారి సంప్రదాయ పండుగైన సంక్రాంతికి మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తోందని, అదే కోవలో పాఠకులందరికీ లక్కీడ్రా ద్వారా బహుమతులను అందజేయ డం గొప్ప విషయమన్నారు. పాఠకుల నుంచి వచ్చిన వేలాది లక్కీ కూపన్ ఎంట్రీలే ఈ పత్రికపై ఉన్న ఆదరణకు నిదర్శన మని కొనియాడారు. నగరపాలక సంస్థ కమిషనర్ అశ్విని తానా జీ వాకడే మాట్లాడుతూ రోజూ కథనాలు, వార్తలను ప్రచురిస్తూ ప్రపంచ విజ్ఞానాన్ని అందించడమే కాకుండా.. విలువైన బహు మతులతో పాఠకులను పట్టాభిషిక్తులను చేయడం అభినందనీ యమన్నారు.

'ఆంధ్రజ్యోతి' వరంగల్ బ్రాంచ్ మేనేజర్ రఘుపతిరావు మాట్లాడుతూ తమ యజమాన్యం లాభాపేక్ష లేకుండా పాఠకు ల శ్రేయస్సుకే పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే మహి ళలకు ముగ్గుల పోటీలు, పాఠకులకు విలువైన బహుమతులు అందజేస్తోందన్నారు. లక్కీ డ్రాకు ముందు సీపీ, కలెక్టర్, మున సిపల్ కమిషనర్ అధునాతన టెక్నాలజీతో నడుస్తున్న 'ఆంధ్ర జ్యోతి' దినపత్రిక ప్రింటింగ్, ప్రొడక్షన్, ఎడిటోరియల్ విభాగా లను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డీపీఆర్‌వో ఆయుబ్, మడికొండ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్, 'ఆంధ్రజ్యోతి' వరంగల్ ఎడిషన్ ఇన్‌చార్జ్ కొల్లు రాజేష్, ఉమ్మడి వరంగల్ బ్యూరో ఇన్‌చార్జ్ తడక రాజనారాయణ, 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' ప్రతినిధి దొంతు నవీన్, ఎలక్ట్రికల్ రీజినల్ మేనేజర్ బైరి అజయ్‌కుమార్, అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ ఎండీ. షరీఫ్, ఏడీవీటీ మేనేజర్ మాటేటి రమేష్, సబ్‌ఎడిటర్లు, సిస్టమ్స్ ఇన్ చార్జ్ వెంగ్ర చక్రధర్, ప్రొడక్షన్ సూపర్‌వైజర్ కట్ట విజయ్, అకౌంటెంట్ సాయిని వెంకటేష్, ఎడిటోరియల్ అసిస్టెంట్ పబ్బ రాజేందర్, స్టోర్ ఇన్‌చార్జ్ గుండెబోయిన రవి, నగర విలేకరులు, కార్యాలయ, సర్క్యులేషన్ విభాగం, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

కన్సొలేషన్ విజేతలు వీరే..

వివరాలు 7లో..

కోటగుళ్లను సందర్శించిన ఇటలీ ఆర్కిటెక్చర్లు

గణపురం, మార్చి 24(ఆంధ్రజ్యోతి): కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరా లయం కోటగుళ్లను ఇటలీకి చెందిన ఆర్కిటెక్చర్లు మేఘా, రాబర్టో సోమవా రం సందర్శించారు. కాక తీయుల చిత్ర కళా నైపు ణ్యాన్ని వీక్షించి తమ కెమె రాల్లో ఫొటోలు తీసుకున్నా రు. హైదరాబాద్‌లో నూత నంగా నిర్మించనున్న ఒక మండపానికి నమూనా కోసం కోటగుళ్లను సందర్శించినట్లు వారు పేర్కొన్నారు.



గణపురం కోటగుళ్లలో ఇటలీ ఆర్కిటెక్చర్లు

ఎన్ని విమర్శలు వచ్చినా అదే తీరు!

- జీజీహెచ్‌లో రోగులకు నాసిరకం ఆహారం
- నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్

భూపాలపల్లి కలెక్టరేట్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని గవ ర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్)లో పేదలకు అందించే ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు మెరుగుపడటం లేదు. ప్రతిరోజూ 100మందికి పైగా రోగులకు ఉచితంగా అందిస్తున్న భోజనం, టిఫిన్ (బ్రేక్‌ఫాస్ట్) నాసిరకంగా ఉంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. బ్రేక్ ఫాస్ట్‌లో ఇచ్చే ఇడ్లీ, పొంగల్, కిచి డీ, ఉప్మా, అలాగే మధ్యాహ్నం, రాత్రిళ్లు అందించే భోజనంలో ఎలాంటి పోష కాలు ఉండటం లేదని తెలుస్తోంది. రోగులకు అందించే డైట్‌లో కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్స్, కొవ్వు పదార్థాలు నిర్దిష్ట ప్రమాణంలో ఉండేలా చూడాల్సి ఉంది. అయితే.. జీజీహెచ్‌లో అలాంటి పరిస్థితులు కనిపించడంలేదు. రోగులకు నాణ్యమైన ఆహారం పెట్టాల్సిన కాంట్రాక్టర్ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘి స్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రోగులకు భోజనంతోపాటు ప్రతి రోజూ ఇవ్వాల్సిన పల్లీ పట్టీలు, ఉడకబెట్టిన పల్లీలను కూడా సరిగ్గా ఇవ్వడంలే దని తెలుస్తోంది. నాసిరకం బియ్యం కాంట్రాక్టర్ వండించి రోగులకు పెడుతు న్నట్లు సమాచారం. రోగులకు ఇస్తున్న చిక్కీలు నాసిరకంగా ఉన్నవి ఇస్తున్న ట్లు తెలుస్తోంది. ప్రతినెల డైట్ నిర్వహణకు ప్రభుత్వం సుమారు రూ. 4లక్షల ఖర్చు చేస్తోంది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు నాణ్యమైన భోజ నం అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం డైట్‌ను ప్రారంభించగా కాంట్రాక్టర్ తీరు వల్ల ఈ లక్ష్యాలు నీరుగారుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు వెంటనే స్పందించి గాడి తప్పిన డైట్ నిర్వహణను సరిచేయాలని రోగులు కోరుతున్నారు.

కాళేశ్వరాలయంలో హుండీ లెక్కింపు



హుండీ లెక్కింపు చేస్తున్న సిబ్బంది

మహదేవపూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : మహదేవపూర్ మండలం కాళేశ్వర పుణ్యక్షేత్రం లో సోమవారం హుండీ లెక్కిం పును చేపట్టారు. ఆలయ ఈవో మహేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. హుండీల పర్యవేక్షణ అధికారిగా నందనం కవిత వ్యవహరించారు. 90 రోజులకు ఆలయానికి రూ. 36,87,415 ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, యూనియన్ బ్యాంకు సిబ్బంది, దేవస్థానం సిబ్బంది, అన్నమయ్య సేవా ట్రస్టు కరీంనగర్ సభ్యులు, శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. కాళేశ్వరం ఎస్సై తమాషారెడ్డి నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వినతులపై సత్వరమే స్పందించాలి

కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి కలెక్టరేట్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): ప్రజల నుంచి వచ్చే వినతులను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తునూ పరిశీలించి అర్జీదారులకు సమాధానం ఇవ్వాలన్నారు. రాష్ట్రస్థాయిలో జరుగుతున్న ప్రజావాణి జిల్లాకు వచ్చిన వినతులను పరిష్కరించి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలన్నారు. మండ ల స్థాయిలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని మండల పరిధిలో పరిష్కర మయ్యే సమస్యలను తహసీల్దార్ కార్యాలయంలోనే దరఖాస్తు చేసుకోవా లని సూచించారు. దరఖాస్తుల పరిష్కారంకు ప్రతి శాఖలో ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలన్నారు. ప్రజావాణిలో 42 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవో రవి తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్మూలన ప్రతి ఒక్కరి భాద్యత

క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని కలెక్టర్ రాహు ల్‌శర్మ అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అవగాహనతోనే క్షయ వ్యాధిని నిర్మూలించగలమన్నారు. వ్యాధి సోకిన వారు క్రమం తప్ప కుండా మందులు వాడితేనే వ్యాధి నయమవుతుందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక క్యాంపులు నిర్వహించి క్షయ బాధితులను గుర్తించాలన్నారు. క్షయవాధి నివారణపై ఉద్యోగులందరితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఎంహెచ్ వో మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో వృద్ధుల సమస్యలు వింటున్న కలెక్టర్

చురుగ్గా ఏటీసీ భవన నిర్మాణం



ఏటీసీ భవన నిర్మాణం పనుల్లో కార్మికులు

కాటారం, మార్చి24(ఆంధ్రజ్యోతి): ఐటీఐ విద్యార్థులకు అత్యున్న త నాణ్యతా ప్రమాణాలతో అత్యాధునిక శిక్షణను అందించడానికి నిర్మిస్తున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఐటీఐ అప్‌గ్రేడ్‌లో భాగంగా కాటా రం మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 49లో ఈ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను నిర్మిస్తున్నారు. ఇందుకు ఎకరం స్థలాన్ని కేటాయించారు. ఏటీసీ కోసం ప్రభుత్వం రూ.4కోట్ల నిధులను మంజూరు చేయగా రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీజీఐఐసీ) ఆధ్వర్యంలో ఈ పనులను కాంట్రాక్ట్ చేపట్టారు. ఏటీసీ నిర్మాణ పనులు పూర్తయి 2025-2026 విద్యా సంవ త్సరానికి నూతన కోర్సులు అందుబాటులోకి రానున్నాయని ఐటీఐ ప్రిన్సిపాల్ భిక్షపతి తెలిపారు.

ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నా అన్యాయమే..

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్

కాటారం, మార్చి24(ఆంధ్రజ్యోతి): ప్రత్యేక రాష్ట్రాన్ని సాధిం చుకున్నా తెలంగాణ ఉద్యమకారులకు తీరని అన్యాయమే ఎదురవు తోందని తెలంగాణ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ అన్నారు. ఏప్రిల్ 21న హైదరాబాద్‌లో నిర్వహించ నున్న ఆ సంఘం ప్లీనరీకి సన్నద్ధంగా చేపట్టిన చైతన్యయాత్ర కాటారం మం డల కేంద్రానికి సోమవారం చేరుకుంది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన ఉద్యమకారులు ర్యాలీ నిర్వహించా రు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడు తూ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తర్వాత కూడా ఉద్యమకారులకు అన్యాయం జరిగిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు, నెలకు రూ.25వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి, జనగామ కరుణాకర్‌రావు, బొమ్మ సమ్మిరెడ్డి, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, పార్వతి, యాదండ్ల గట్టయ్య, మాధుసూదన్‌రెడ్డి, తాటి బాపుగౌడ్, దోమల సమ్మయ్య, శంకర్‌రెడ్డి, సరస్వతి, తిరుపతిరెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు వంశవర్ధన్‌రావు మాజీ ఎంపీటీసీ రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు. చైతన్యయాత్ర చేపట్టిన తెలంగాణ ఉద్యకారులకు పలువురు కాంగ్రెస్ నాయ కులు సంఘీభావం తెలిపారు.



కాటారంలో ర్యాలీ నిర్వహిస్తున్న టీయూఎఫ్ నేతలు



ఆకతాయిల ఆగడాలపై ప్రత్యేక నిఘా

- మహిళల భద్రతకు పనిచేస్తున్న షీ టీమ్‌లు
- మానుకోట ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్



జిల్లా కేంద్రంలోని మహిళా పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్

మహబూబాబాద్ రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా పరిధిలో షీటీమ్ బృందాలు అధికారుల పర్యవేక్షణలో ఎంతో ప్రతిష్టాత్మకంగా పని చేస్తున్నాయని జిల్లా ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కళాశాలలు, పాఠశాలల్లో చదివే విద్యార్థినులు, మహిళలకు భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీటీమ్‌లు ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తున్నాయని చెప్పారు. రద్దీ ప్రాంతాలు, బస్టాండ్‌లు, విద్యాసంస్థలు, దేవాలయాల పరిసర ప్రాంతాల్లో షీటీమ్ పోలీసులు మఫ్టీలో ఉంటూ అకతాయిలకు చెక్ పెడుతున్నారని పేర్కొన్నారు. మహబూబాబాద్, తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలో షీటీమ్ పోలీసులు ఆ శాఖ పనితీరుపై బస్టాండ్, రైల్వే స్టేషన్, ముఖ్య కూడళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత తరుణంలో మహిళలు అన్నిరంగాల్లో పోటీ పడి పనిచేస్తున్నారని, తాము పనిచేస్తున్న రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధిస్తున్నారని, అలాంటి వారికి షీటీమ్ ఎల్లప్పుడు అండగా నిలుస్తూ ధైర్యాన్నిస్తుందన్నారు. 2025 సంవత్సరం మహబూబాబాద్ జిల్లా పరిధిలో షీటీమ్ బృందాలు 32 అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. నేటి వరకు 119 ప్రాంతాలను సందర్శించాయన్నారు. 23 దరఖాస్తులు రాగా, 13 కేసులు నమోదుచేశామన్నారు. రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న వాటిలో 24 కేసులు నమోదుచేయగా, 34 మందికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు చెప్పారు.

- మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మహిళా పోలీస్‌స్టేషన్‌ను సోమవారం సందర్శించి అక్కడ పనితీరును పరిశీలించారు. మహిళల భద్రత, హక్కుల పరిరక్షణ, కేసుల ప్రగతి మొదలగు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మహిళలపై జరిగే నేరాలను పూర్తిగా అరికట్టేందుకు షీటీమ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బాధితులకు తక్షణ సహాయం అందించి న్యాయం కల్పించేందుకు నిరంతరం పనిచేస్తుందన్నారు. మహిళా పోలీస్‌స్టేషన్‌ను మరింత బలోపేతం చేసి ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో సీఐలు చంద్రమౌళి, సర్వయ్య, ఎస్సై దీపిక, షీటీమ్ ఆర్ఎస్సై సునంద, ఎస్సై ఆనంద్ పాల్గొన్నారు.

గిరిజన స్పోర్ట్స్ స్కూల్‌కు 28న ఫైనల్ సెలక్షన్స్

నెహ్రూసెంటర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్‌కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 28న ఫైనల్ సెలక్షన్స్ ఉంటుందని మహబూబాబాద్ డీడీ గుగులోతు దేశీరాంనాయక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి 12 నుంచి 16 వరకు, 17 నుంచి 20 వరకు వివిధ జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్‌లో పాల్గొన్న విద్యార్థులకు ఫైనల్ సెలక్షన్స్ ఈనెల 26 నుంచి 28వ తేదీ వరకు మహబూబాబాద్ జిల్లా పాకాల కొత్తగూడలోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ నందు ఉన్నట్లు పేర్కొన్నారు. 5వ తరగతిలో 40 సీట్లు, 6వ తరగతిలో 8 సీట్లు, 7వ తరగతిలో 6 సీట్లు, 8వ తరగతిలో 4 సీట్లు, 9వ తరగతిలో 6 సీట్లు, 10వ తరగతిలో 16 సీట్లు ఉన్నాయని చెప్పారు. ఖాళీలను బ్యాటరీటెస్టు ద్వారా భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఈ సదావకాశాన్ని గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అంగన్‌వాడీలకు పోషణ్ కష్టాలు

- మొరాయిస్తున్న ప్రభుత్వ 2 జీ ర్యామ్ ఫోన్లు
- పౌష్టికాహారం వివరాలు అప్‌లోడ్ చేయలేని దుస్థితి
- ఫీడింగ్ నిలిపివేస్తామంటూ అధికారుల ఒత్తిళ్లు
- జిల్లాలో 1,437 అంగన్‌వాడీ కేంద్రాలు

నర్సింహులపేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో అంగన్‌వాడీ టీచర్లు పోషణ్ యాప్ కష్టాలతో నానా తంటాలు పడుతున్నారు. ప్రభుత్వం అందజేసిన 2జీబీ ర్యామ్ ఫోన్లలో ఈ యాప్ డౌన్‌లోడ్ కావడం లేదు. దానికి తోడు నెట్‌వర్క్ సమస్య తీవ్రంగా ఉండడంతో ప్రభుత్వంనుంచి సరఫరా అయిన పౌష్టికాహారం వివరాలు యాప్‌లో నమోదు కావడంలేదు. వివరాల నమోదు లక్ష్యం పూర్తికాకపోవడంతో ఫీడింగ్ నిలిపివేస్తామంటూ ఉన్నతాధికారులు హుకుం జారీ చేస్తుండడంతో అంగన్‌వాడీ టీచర్లు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో మహబూబాబాద్, మరిపెడ, డోర్నకల్, గూడూరు, తొర్రూరు ప్రాజెక్టుల పరిధిలో 1,437 అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయి. వీటిలో గర్భిణులు 3,890, 0-6 నెలల చిన్నారులు 3,318, బాలింతలు 3,609 మంది, 6నెలల నుంచి 3 సంవత్సరాల లోపు పిల్లలు 19,593, మూడు సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల లోపు చిన్నారులు 16,257 మంది ఉన్నారు.



నర్సింహులపేటలో సిగ్నల్ ట్రబుల్‌తో బండరాయి ఎక్కి అప్‌లోడ్ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్ లలిత



పిచ్చిరాంతండాలో యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్న అంగన్‌వాడీ టీచర్

సరుకులు పక్కదారి పట్టకుండా యాప్

అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు ఇచ్చే సరుకులు పక్కదారి పడుతున్నాయని తరచూ వస్తున్న ఆరోపణల నేపథ్యంలో పోషణ్ యాప్‌లో ఫేస్ అథెంటిఫికేషన్ ఆప్షన్ ప్రవేశపెట్టారు. ఇందులో లబ్ధిదారుల వివరాలు నమోదు చేయాలి. లబ్ధిదారుల ఫొటో, ఆధార్, ఫోన్ నెంబర్లకు వచ్చిన ఓటీపీని యాప్‌లో పాస్‌వర్డ్‌గా అప్‌లోడ్ చేస్తేనే ప్రభుత్వం నుంచి సరుకులు మంజూరవుతాయి.

వేధిస్తున్న టెక్నికల్ సమస్య

అంగన్‌వాడీ టీచర్లకు 2018లో సెల్‌ఫోన్లు ఇచ్చారు. ఆ ఫోన్‌లో 2జీబీ ర్యామ్ మాత్రమే ఉండడంతో పోషణ్ యాప్ డౌన్‌లోడ్ కావడం లేదు. గంటల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితి. దీంతో చాలా మంది టీచర్లు వారి సొంత ఫోన్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. కానీ, లబ్ధిదారుల ఫోన్లకు వారి ఆధార్‌కార్డు లింక్ కావడం లేదు. కేవైసీ లేకపోవడమూ సమస్యగా మారింది. దీంతో ప్రతి అంగన్‌వాడీ సెంటర్ నుంచి కనీసం సగం వరకు వివరాలు యాప్‌లో అప్‌లోడ్ కాకపోవడంతో ఫీడింగ్ నిలిపివేస్తామంటూ ఉన్నతాధికారుల నుంచి టీచర్లకు ఒత్తిళ్లు తప్పడం లేదు.

ప్రత్యామ్నాయంతోనే సమస్య పరిష్కారం

అంగన్‌వాడీ సెంటర్లకు ఇచ్చిన సెల్‌ఫోన్లకు సాంకేతిక సమస్య ఉండడంతో పోషణ్ యాప్‌లో ఫీడింగ్ వివరాల నమోదుకు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ పెద్దలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతి సెంటర్‌కు ట్యాబ్‌లు అందజేసి టెక్నికల్ సమస్య లేకుండా చూస్తే యాప్‌లో ఫీడింగ్ నమోదు ప్రక్రియ వేగవంతం కానుంది.

ఒత్తిడి పెంచొద్దు.. సమస్య పరిష్కరించాలి

వేసుమల్ల సంపూర్ణ, అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు, మహబూబాబాద్



అంగన్‌వాడీ సెంటర్లకు ప్రభుత్వం అందజేసిన సెల్‌ఫోన్లు సరిగా పనిచేయడం లేదు. పోషణ్ యాప్‌లో వివరాలు నమోదు కావడం లేదు. ఫీడింగ్ పేరుతో టీచర్లను ఒత్తిళ్లకు గురిచేయడం తగదు. ఫీడింగ్ సమస్యను పరిష్కరించాలని ఈనెల 18, 19న కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశాం. ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి ట్యాబ్‌లు అందజేసి సాంకేతిక సమస్య లేకుండా చూడాలి.

గిరిజనుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

- ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా



దర్బార్‌లో పీవో చిత్రామిశ్రాకు వినతిపత్రం అందిస్తున్న గిరిజనులు

ఏటూరునాగారం రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గిరిజనులు తమ దృష్టికి తీసుకొస్తున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి వారికి మెరుగైన సేవలు అందించేందుకు సెక్టోరియల్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా అన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన దర్బార్‌ను సోమవారం నిర్వహించి గిరిజనుల వద్ద నుంచి పీవో వినతులు స్వీకరించారు. దర్బార్‌లో మొత్తం 15 మంది దరఖాస్తులను పీవోకు అందించారు. గిరిజనులకు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలను కల్పించాలని వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామానికి చెందిన పాయం రాందాస్ వినతిపత్రం అందించారు. పొలంలో నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నానని, గిరివికాసం పథకంతో పొలంలో బోరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన బానోతు గోపిచందు మొరపెట్టుకున్నారు. పీహెచ్‌సీలో కాంటిజెంటర్ వర్కర్‌గా ఉద్యోగావకాశం కల్పించాలని వెంకటాపురం మండలం ఏదిర గ్రామానికి చెందిన పి.దీపిక వినతిపత్రం అందించారు. అదేవిధంగా కన్నాయిగూడెం మండలం గంగూడెంలో సీసీరోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని తుడుందెబ్బ సీనియర్ నాయకుడు పోడెం బాబు కోరారు.

గిరి వికాసం పథకం ద్వారా పొలంలో బోర్లు వేయించాలని కన్నాయిగూడెం మండలం చిట్యాల గ్రామానికి చెందిన ఇర్ప కృష్ణారావు పీవోను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ మేనేజర్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల కదలికలపై దృష్టి పెట్టాలి

- ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ



పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

వెంకటాపురం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : మావోయిస్టుల కదలికలపై అనునిత్యం దృష్టి సారించాలని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. సోమవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రక్షణ కోసం స్టేషన్ నలుమూలల ఏర్పాటు చేసిన సీఆర్పీఎఫ్ గార్డులను పరిశీలించారు. అధికారులు, సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలను సందర్శించినప్పుడు భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మావోయిస్టులు అమాయక ఆదివాసీ ప్రజలను ప్రభావితం చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మాజీ సభ్యులు, సానుభూతిపరులను నిత్యం పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. అదేవిధంగా ఇసుక అక్రమ రవాణాపై దృష్టి సారించాలన్నారు. ఇసుకను తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని, క్వారీలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కమాండ్ కంట్రోల్‌రూం ద్వారా చెక్ చేశారు. ఆయన వెంట సీఐ బండారి కుమార్, ఎస్సై తిరుపతిరావు, సిబ్బంది ఉన్నారు.

ఆ అమ్మకు తీరని గుండె కోత..

- కొడుకు, కోడలికి కొరివి పెట్టిన తల్లి లక్ష్మి
- ముక్కు పచ్చలారని మనవరాలి మృతదేహం ఖననం
- సూర్యాపేట రోడ్డు ప్రమాద మృతులకు అంత్యక్రియలు పూర్తి





కొడుకు, కోడలికి కొరివి పెడుతున్న తల్లి లక్ష్మి, లక్ష్మిని ఓదారుస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కన్నీళ్లు.. కష్టాలు తీర్చేందుకు కన్న కొడుకు తోడుంటాడంటే.. ఆ కొడుకుతో పాటు కోడలు దూరమై అనంత లోకాలకు వెళ్లడంతో ఆ తల్లి వ్యథ వర్ణనాతీతం. ఆ తల్లి కష్టం ఎవరికీ రాకుడదని చుట్టుపక్కల వాళ్లు కన్నీటి పర్యంతమైన సంఘటన ఇది. కన్న కొడుకు, కోడలుతో పాటు ముక్కు పచ్చలారని మనవరాలని సైతం ఖననం చేయాల్సిన గుండెకోతను భరిస్తున్న ఆ అమ్మ ఆవేదన అంతా ఇంతా కాదు.. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలంలో జరి గిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గడ్డం రవీందర్, భార్య రేణుక, కూతురు రిషిత మృతదేహాలు సోమవారం తొర్రూరు మండలం కంఠాయపాలెం గ్రామానికి చేరుకున్నాయి. ఒక్కసారిగా బంధు మిత్రులు పెద్ద పెట్టున రోదించారు. అక్కడి వాతావరణమంతా విషాదం అలుముకుంది. 20 సంవత్సరాల క్రితమే భర్త కృష్ణను కోల్పోయిన లక్ష్మి కుమారుడు రవీందర్, కుమార్తె అను రాధను కూలీ పనులు చేసుకుంటూ ఇద్దరిని పోషించింది. రవి ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ తల్లికి చేదోడు వాదోడుగా ఉండేవాడు. ఆరు సంవత్సరాల క్రితం వివాహం అనంతరం జీవనోపాధి కోసం భార్య రేణుకతో వెళ్లి కారు డ్రైవింగ్ చేసుకుంటూ హైదరాబాద్‌లో ఉంటున్నాడు. గ్రామంలో స్నేహితులు, గ్రామస్థులతో ఆప్యాయంగా కలిసిమెలిసి ఉండే రవీందర్, భార్య రేణుక, కుమార్తెతో సహా మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాలపై పడి స్నేహితులు, బంధుమిత్రులు బోరున విలపించారు. రవీందర్ స్నేహితులు రూ.50వేల విరాళం సేకరించి అశ్రునయనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కొడుకు రవి, కోడలు రేణుక, మనువరాలు రిషితకు లక్ష్మి కొరివి పెట్టింది. మనువరాలు రిషితను ఖననం చేస్తూ నాయనమ్మా.. అంటూ పిలువు తల్లి అంటూ మృతదేహంపై పడి ఏడవడం అక్కడి వారిని కంటతడి పెట్టించింది.

ఎమ్మెల్యే, మాజీ మంత్రి పరామర్శ



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

రవీందర్, రేణుక, రిషిత మృతదేహాలపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. తల్లి లక్ష్మిని ఓదార్చి ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే వెంట తొర్రూరు ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, సోమరాజశేఖర్, మల్లేశం, మహేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సీతారాములు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్, డాక్టర్ సోమేశ్వర్‌రావు, బిందు శ్రీనివాస్, ప్రదీప్‌రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించి ఆదుకోండి

కలెక్టర్‌కు ఓసీ భూనిర్వాసితుల వినతి

మల్హర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): జెన్‌కో భూ ఉపరితల బొగ్గు గనుల(ఓపెన్ కాస్ట్) తవ్వకాల్లో భూములు కోల్పోవడంతో ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని భూపాలపల్లి జిల్లా తాడిచర్లకు చెందిన భూ నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి అవకాశం కల్పించి తమను ఆదుకోవాలని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మకు విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. అలాగే పెద్ద తాడిచర్ల డేంజర్ జోన్‌లోని ఇళ్లను సేకరించాలని, సీఎస్ఎస్ఆర్ నిధులతో కాపురం చెరువు కాల్వలను కాంక్రీట్‌తో నిర్మించాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో భూనిర్వాసితులు తాండ్ర మల్లేష్, తాండ్ర స్వరూప తదితరులు ఉన్నారు.

ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టు

కాటారం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆశా కార్యకర్తలు అసెంబ్లీ ముట్టడికి బయల్దేరేందుకు సిద్ధం కాగా పోలీసులు వారిని సోమవారం ముందస్తుగా అరెస్టు చేశారు. ప్రొబేషనరీ ఎస్సై గీతా రాథోడ్ నేతృత్వంలో పోలీసులు తెల్లవా రుజామునే మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆశా కార్యకర్తల సంఘం అధ్యక్షు రాలు రాజేశ్వరితో పాటు పద్మ, రమాదేవి, రుఖ్సానా, జయప్రదను అరెస్టు చేసి సాయంత్రం విడుదల చేశారు. కాగా, కనీస వేతనం రూ.18వేలు ఇస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి గుర్తు చేయడానికి వెళ్తున్న ఆశా కార్యకర్తలను అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని రాజేశ్వరి ప్రశ్నించారు.

రైతుల గోడు ఎవరికీ పట్టదా?

- మాజీ ఎమ్మెల్యే వీరయ్యను నిలదీసిన రైతులు



చిరుతపల్లిలో మధుకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే వీరయ్య

వెంకటాపురం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రైతుల గోడు ఎవరికీ పట్టదా.. ప్రాణాలు పోతేనే కనిపిస్తామా? అని భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యను రైతులు, గ్రామస్థులు నిలదీశారు. మొక్కజొన్న రైతుల సమస్యలను పరిష్కరించాలని 20 రోజులుగా చేస్తున్న ఆందోళనను అధికార పార్టీ నాయకులు, ప్రతిపక్ష పార్టీ నాయకులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే పరామర్శించేందుకు వస్తారా? అని నిలదీశారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని చిరుతపల్లిలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న మొక్కజొన్న రైతులు చందర్‌రావు, మధుకృష్ణల కుటుంబాలను వీరయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా మధుకృష్ణ కుటుంబానికి మొక్కజొన్న ఆర్గనైజర్ నుంచి రూ.3లక్షల చెక్కును అందజేసి మాట్లాడారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, నాయకులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

తాడ్వాయి(ఆంధ్రజ్యోతి): మండలంలోని కామారం గ్రామానికి చెందిన పాయం చిన్న నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ కుటుంబాన్ని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట లక్ష్మణరావు, ప్రసాద్, పాపారావు, ఈశ్వరమ్మ, సూర్యనారాయణ, కోటి,చందు తదితరులు ఉన్నారు.

ములుగుకు చేరుకున్న చైతన్యయాత్ర

ములుగు కలెక్టరేట్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యయాత్ర సోమవారం ములుగు జిల్లా కేంద్రానికి చేరుకుంది. జిల్లా అధ్యక్షుడు మురహరి భిక్షపతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ బృందానికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు సీఎం రేవంత్‌రెడ్డి 250 గజాల ఇంటిస్థలం, పింఛన్, తదితర సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఏప్రిల్ 21న హైదరాబాద్‌లో నిర్వహించే ఉద్యమకారుల ప్లీనరీ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య, నాయకులు గడ్డమీది భాస్కర్, బోరాల రాజేశ్వర్‌రావు, కుంట ఏడుకొండలు, ముంజాల భిక్షపతి, దర్శనాల సంజీవ, సర్దార్‌పాషా, నిమ్మగడ్డ నరేందర్, పత్తి గోపాల్‌రెడ్డి, యాస పూలమ్మ, రెడ్డి సంధ్య, కొండి రమేష్, మెట్టు మల్లయ్య, గాదె శ్రీనివాసచారి, కాటూరి సుగుణ, బత్తుల రాణి తదితరులు పాల్గొన్నారు.



ములుగులో ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ బృందానికి స్వాగతం పలుకుతున్న ఉద్యమకారులు

వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
మక్కలు (బిల్టీ రకం)	2131	2100
పల్లికాయ (సూక)	7100	6500
పల్లికాయ (పచ్చిది)	4350	3400
కందులు	6768	5540
పెసళ్లు	7709	4645
పత్తి	7030	5800
పసుపు (కాడి)	-	-
పసుపు (గోల)	-	-
తేజ మిర్చి	13000	9000
డిడి	-	-
వండర్‌హాట్	14500	11500
ఎల్లో మిర్చి	-	-
యూఎస్341	12400	9500
దేశీ	26500	25500
సింగిల్‌పట్టి	28000	26000
దీపిక	15245	13500
తాలు మిర్చి	6500	3000

- వరంగల్ వ్యవసాయం

చాలా ఆనందంగా ఉంది



చాలా ఏళ్లుగా ఆంధ్రజ్యోతి పాఠకుడిగా ఉన్నా. ప్రతీ ఏడాది ఆంధ్రజ్యోతి వారు నిర్వహించే కార్ అండ్ బైక్ రేసు లక్కీ డిప్ కూపన్లు పంపుతున్నా. ఈసారి లక్కీడిప్‌లో ఏకంగా ప్రథమ బహుమతి వచ్చిందని వరంగల్ పోలీస్‌కమిషనర్ ఫోన్ చేసి అభినందించడం సంతోషంగా ఉంది. రిటైర్డ్ కోర్టు ఉద్యోగినైన నా దినచర్య ఆంధ్రజ్యోతి చదవడంతోనే మొదలవుతుంది. ఈ ఏడాది లక్కీ డీప్‌లో ప్రథమ బహుమతి రావడం ఆనందంగా ఉంది.

- అడవాల సదానందం, నర్సంపేట ప్రథమ బహుమతి విజేత

తొలినుంచి 'ఆంధ్రజ్యోతి' పాఠకుడిని..



'ఆంధ్రజ్యోతి' కార్ అండ్ బైక్ రేసు లక్కీ డ్రాలో ద్వితీయ బహుమతి విజేతగా నిలిచావని వరంగల్ కలెక్టర్ నుంచి ఫోన్ రాగానే చాలా సంతోషం అనిపించింది. నర్సంపేట పట్టణంలో 30ఏళ్లుగా పవన్ ఫొటో స్టూడియోను నిర్వహిస్తున్నా. ఆంధ్రజ్యోతి పునఃప్రారంభం నుంచి పాఠకుడిగా కొనసాగుతున్నా. ఇందులో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు ఎంతగానో ఆకట్టుకుంటాయి. ప్రతీసారి కూపన్లు పంపుతూనే ఉన్నా. ఈసారి నా మనుమరాలు వామిక పేరుతో వేశా. ద్వితీయ బహుమతి గెలుచుకోవడం సంతోషంగా ఉంది.

- తక్కళ్లపెల్లి సోమేశ్వర్‌రావు (వామిక తాత), నర్సంపేట, ద్వితీయ బహుమతి విజేత

దమ్మున్న వార్తలు రాసే ఆంధ్రజ్యోతి అంటే ఎంతో ఇష్టం



దమ్మున్న వార్తలు రాసే 'ఆంధ్రజ్యోతి' అంటజే నాకు చాలా ఇష్టం. అలాంటి పత్రిక పాఠకుల కోసం ఏర్పాటు చేసిన డ్రాలో నా మనవడు అధర్వకృష్ణ పేరుతో కూపన్ వేశా. నాకు తృతీయ బహుమతి వచ్చిందని బల్దియా కమిషనర్ ఫోన్ చేసి చెప్పగానే ఎంతో ఆనందం అనిపించింది. 19 ఏళ్లుగా ఆంధ్రజ్యోతి పత్రికను చదువుతున్నా. ఎండీ వేమూరి రాధాకృష్ణ ప్రతి ఆదివారం రాసే కొత్తపలుకు అంటే మరింత ఆసక్తి. 2008లో జరిగిన డ్రాలో 4గ్రాముల బంగారం గెలుచుకున్నా. మళ్లీ ఇన్నేళ్లకు మరోసారి బహుమతి రావడం సంతోషంగా ఉంది. ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి కృతజ్ఞతలు.

- దేశగాని వెంకటయ్య (అధర్వకృష్ణ తాత), తొర్రూరు, తృతీయ బహుమతి విజేత



'ఆంధ్రజ్యోతి' దినపత్రిక ప్రింటింగ్, టెక్నికల్ (సీటీపీ) విభాగాలను పరిశీలిస్తున్న సీపీ, కలెక్టర్, కమిషనర్





మొదటి, రెండో, మూడో విజేతల కూపన్లను చూపుతున్న సీపీ, కలెక్టర్, కమిషనర్, చిత్రంలో 'ఆంధ్రజ్యోతి' బీఎం రఘుపతిరావు, బ్యూరో ఇన్‌చార్జ్ రాజనారాయణ, వివిధ విభాగాల ఇన్‌చార్జ్‌లు, సిబ్బంది, డ్రా కార్యక్రమంలో పాల్గొన్న 'ఆంధ్రజ్యోతి' ఉద్యోగులు



ఉత్సాహంగా ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రా





'ఆంధ్రజ్యోతి' 22వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు మరింత చేరువయ్యేలా సంస్థ ఆధ్వర్యంలో కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రా స్కీంను నిర్వహించింది. సోమవారం సాయంత్రం హనుమకొండ జిల్లా మడికొండలోని యూనిట్ కార్యాలయంలో ఉత్సాహంగా సాగిన లక్కీడ్రా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్, వరంగల్ కలెక్టర్ సత్యశారద, వరంగల్ నగరపాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే హాజరయ్యారు. నాలుగు నెలలుగా నిర్వహించిన ఈ లక్కీడ్రా స్కీంకు సంబంధించి ఉమ్మడి జిల్లా నుంచి వేలాది కూపన్లు అందగా.. సీపీ సన్‌ప్రీత్ సింగ్ ప్రథమ విజేతను ఎంపిక చేశారు. వరంగల్ కలెక్టర్ సత్యశారద ద్వితీయ విజేతను, బల్దియా కమిషనర్ అశ్వినితానాజీ వాకడే తృతీయ విజేతను ఎంపిక చేశారు. ఇదే క్రమంలో మరో 100మంది కన్సోలేషన్ విజేతలను ఎంపిక చేశారు.

కన్సోలేషన్ విజేతలు వీరే..

01.తోట వెంకటేశ్వర్లు	శివునిపల్లి	9849226558
02.తాడ్వాయి పురుషోత్తంరెడ్డి	కోమటిపల్లి	6201107075
03.మంద సూర్యతేజ	హనుమకొండ	9959876684
04.కే.సీతారత్నం	వెంకటాపురం	7731012750
05.గుర్రాల వెంకట్‌రెడ్డి	మల్కాపూర్	8008889675
06.ఆకుల మురహరి	కాజీపేట	9966261371
07.టినర్సింహస్వామి	వరంగల్	9395111020
08.పూజారి రమేష్	చిన్నపెండ్యాల	7093346341
09.ఎర్రబెల్లి దేవేంద్ర	మడికొండ	9963336651
10.గుండెబోయిన రాములు		9951092362
11.గట్టు రవి	చిన్నపెండ్యాల	7386659335
12.టి.అపర్ణ	హనుమకొండ	9573331597
13.ఇషాన్	సుబేదారి	9849762965
14.బి.మీనా	నల్లబెల్లి	9959181701
15.జంగం ప్రభాకర్	వరంగల్	9390785865
16.అంబాల శ్రీశాంత్	నెల్లుట్ల	9603532154
17.టి.శివనాగేందర్	మడికొండ	8801054925
18.ఎం.రమేశ్	మహదేవపూర్	9948026774
19.తొగరి తిరుపతి	భూపాలపల్లి	9848624627
20.గాజుల అశోక్	మైలారం	7799461807
21.కోడెపాక వర్షిత్	రాయపర్తి	9618295875
22.సోమరాతి మదన్‌మోహన్	వరంగల్	9010526359
23.పల్లకొండ యాదగిరి	కాశిబుగ్గ	9908247158
24.ఎ.వీణ	కాజీపేట	9866571547
25.పొన్న గౌతమ్	స్టేషన్‌ఘన్‌పూర్	9948923715
26.ఆర్.ఆదర్శ	భూపాలపల్లి	9533066965
27.ఎస్.పూర్ణిమ	కాపులకనిపర్తి	6304771612
28.ఎస్.కరుణశ్రీ	శంభునిపేట	9032819454
29.టి.అనూష్	హనుమకొండ	8686706103
30.పులి రంజిత్‌కుమార్	వనమాలకనపర్తి	8008683280
31.కె.అరుణ	హన్మకొండ	9676033646
32.వి.రిషిత్	వడ్డెపెల్లి	8309651036
33.డి.ఆదర్శ్	మహబూబాబాద్	8096134050
34.శ్రీహిత	హన్మకొండ	9603070700
35.రిత్విక్	వడ్డెపెల్లి	8301651035
36.జె.సుధీర్‌రావు	కాపువాడ	9703015242
37.యు.ఉమామహేశ్వర్‌రావు	చెల్పూర్	9052629502
38.ఎస్.వెంకటేశ్వర్లు	వెంకటేశ్వరకాలనీ	9014812594
39.పెరుమాండ్ల శ్రావణ్	చిన్నకోడెపాక	9490990660
40.ఎస్.సతీష్	బాలసముద్రం	9912381592
41.జి.సబిత	ములుగు	7396913563
42.బి.రాజేందర్	వరంగల్	7995211997
43.జె.అరుణ	మడికొండ	8184826354
44.ఇ.వసంత	హన్మకొండ	8008747505
45.ఎస్.సురేందర్	సిద్ధార్థనగర్	7036940515
46.పి.భవాని వర్మ	కాజీపేట	9515005541
47.జి.మధురాబాయి	కనకదుర్గ కాలని	7337260546
48.ముప్పిడి శివకుమార్	కడిపికొండ	9959524014
49.యం.డి.అమాన్	భీమారం	7989475989
50.జె.శాన్వి	వరంగల్	7207115575
51.బొక్క రాములు	వడ్డెపల్లి	9849123819
52.జి.నీరజ	వరంగల్	9281479668
53.కె.వైష్ణవి	హనుమకొండ	9390502002
54.ఎస్.సముద్రిక	వరంగల్	8374867961
55.ఎస్.ఆరుష్ కార్తికేయ	ఏటూరునాగారం	7396191991
56.పి.శృతి	ఆత్మకూరు	9441116732
57.ఎ.ఓంప్రకాష్	హనుమకొండ	8374275560
58.యు.సతీష్‌కుమార్	కాజీపేట	8790991928
59.ఎం.రవి	వరంగల్	9949284224
60.బి.రవి	ఖిలావరంగల్	7989470166
61.పి.కవిత	వరంగల్	9989293286
62.ఆర్.ఎల్లయ్య	స్టేషన్‌ఘన్‌పూర్	9705547318
63.జి.లలిత	ధర్మసాగర్	9912249156
64.ఎస్.ప్రసన్న	వరంగల్	9063668286
65.జి.అవికకృష్ణ	హనుమకొండ	9866926255
66.ఎస్.సుజాత	గార్లపల్లి	8374621413
67.మరుపట్ల హర్షవర్ధన్	కాజీపేట	9440571375
68.యార వీరయ్య	నర్సింహులపల్లె	9177127638
69.జనగాం శ్రీనివాస్	కాసింపల్లి	9989414299
70.వెలమజాల కోమల	స్టేషన్‌ఘన్‌పూర్	8074437618
71.కందికట్ల హస్విత	ఆత్మకూరు	9849494530
72.సిరిపురం కుమారస్వామి	ఖిలావరంగల్	9618931631
73.మొరె నారాయణ	మహబూబాబాద్	9985652701
74.ఆకోజు ప్రణీత్	వరంగల్	9347953147
75.శ్రీరామోజు శోభాదేవి	నర్సంపేట	9948861136
76.పి.సౌజన్య	సుబేదారి	9963391939
77.ఇరుకుళ్ల వెంకటేశ్వర్లు	హనుమకొండ	9492116654
78.దొంతుల శేఖర్	జనగామ	9247805943
79.తూటి నర్సింహారెడ్డి	పెద్దపెండ్యాల	9618810844
80.మొత్తూరు రవిందర్	హనుమకొండ	9848422235
81.వి.కన్నయ్య	నర్సంపేట	9848228870
82.ఎస్.ఎలీష	హసన్‌పర్తి	9963437567
83.మౌనిక	హన్మకొండ	7981737692
84.కె.హస్విక	హన్మకొండ	9866572547
85.వి.జాగృతి	హన్మకొండ	9948678767
86.ఎన్. రక్షిత్	మహబూబాబాద్	9491825628
87.టి.రజిత	ఆత్మకూర్	7995530462
88.కె.నిషిక జైస్వాల్	ఆత్మకూర్	9959192226
89.వై.ప్రవీణ్‌కుమార్	మట్టెవాడ, వరంగల్	9848418047
90.ఆర్.స్వరూపరాణి	ఖాజీపేట	8106016221
91.ఏ.శ్రీనివాస్	కమలాపూర్	9959409917
92.కె.శ్రీనివాస్	జనగామ	9959336424
93.ఎస్.బాబురావు	ధర్మసాగర్	9963402468
94.టి.రాణి	జనగామ	7660812857
95.టి.ప్రహల్‌సాయి	కరీమాబాద్	9154400953
96.యం.శ్రీదేవి	దుగ్గొండి	9550808547
97.వి.సాయి విహ్వన్	ఆత్మకూర్	9000749735
98.డి.దేవి	దుగ్గొండి	9959924807
99.పి.నమ్రత	హనుమకొండ	8341534180
100.డి.హనుమంతరావు	ములుగు	9490002099



కన్సోలేషన్ విజేతల కూపన్లను చూపుతున్న ఎడిటోరియల్ బృందం



అష్టదిక్పాలక పూజ, బలిహరణ అనంతరం అగ్నిగుండాలు దాటడం ప్రారంభిస్తున్న అర్చకులు

మా గండాలు బాపు.. మల్లన్నా..

- కొమురవెల్లిలో ఘనంగా అగ్నిగుండాలు
- నిప్పుల్లో చిందేసిన భక్తులు, శివసత్తులు
- ముగిసిన మల్లికార్జునస్వామి జాతర

చేర్యాల, మార్చి 24 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి. సోమవారం తెల్లవారు జామున జరిగిన అగ్నిగుండాలను భక్తులు అత్యంత భక్తిప్రపత్తులతో నిర్వహించారు. ఈసందర్భంగా ఆదివారం అర్ధరాత్రి అనంతరం తోట బావి ప్రాంగణంలో ఐదు రకాల వంటచెరుకును అమర్చి అగ్నిగుండాలను తయారుచేశారు. వీరశైవుల జగద్గురు బర్దిపూర్ దత్తగిరి పీఠం మహామండలేశ్వర డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహాస్వామి పర్యవేక్షణలో వీరశైవాగమశాస్త్రం ప్రకారం శాస్త్రోక్తయుక్తంగా, సంప్రదాయబద్ధంగా నిత్యార్చనలు, మహాగణపతి పూజ, ఋత్విగ్వరణం, స్వస్తిపుణ్యాహవాచనం, నాంది సమారాధాన, ఏకాదశ రుద్రపూజ, సప్తమాతృకపూజ, జగద్గురు పంచాచార్య పూజ, వీరభద్ర పళ్లెరం, భద్రకాళి పూజ, మునలఖడ్గపూజ, సుంకు, అగ్నిప్రతిష్ఠ, సుప్రభాత పూజ, ఇంద్రాది అష్టదిక్పాలకులకు బలిహరణ, అగ్నిగుండార్చన, శాంతిపూజ, అగ్నిగుండప్రవేశం పూజలు జరిపారు. ఆయా దేవతలను స్తుతిస్తూ దండకాలు వేశారు. అష్టదిక్కులా గుమ్మడి కాయలతో బలిహరణ జరిపారు. జగద్గురు సిద్దేశ్వరానందగిరి మహాస్వామి రాక పాదపూజ జరిపారు. అర్చకులు వీరభద్రుడి విజయఖడ్గం తీసుకునివచ్చి ఆవాహనం చేసిన అనంతరం మల్లన్నను కీర్తిస్తూ గుండాలు దాటడాన్ని ప్రారంభించారు. దేవతావా హనంతో శివసత్తులు, భక్తులు, ఆచారవతులు పూనకంతో కణకణరగిలే నిప్పుల అగ్నిగుండాలను దాటి మొక్కులు తీర్చుకున్నారు. గుండాలు దాటాం.. మా గండాపు బా పు.. అంటూ స్వామివారిని దర్శించుకున్నారు. తమను చల్లగా కాపాడాలని వేడుకున్నారు. కాగా మల్లన్న చరిత్రను, అగ్నిగుండాల విశిష్టతను తెలంగాణ రాష్ట్ర ఆగమ వాస్తుసలహా కమిటీ సభ్యులు డాక్టర్ మహంతయ్యస్వామి కనులకు కట్టినట్లుగా భక్తులకు వివరించారు. కోపానికి ప్రతీక అయిన అగ్నిగుండాలు మనిషి తనువు, మనసును శుద్ధి చేసి పునీతం చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఈవో రామాంజనేయులు,ధర్మకర్తలు జయప్రకాశ్‌రెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్, అంజిరెడ్డి, మోహన్‌రెడ్డి, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సూపరిం టెండెంట్‌లు సురేందర్‌రెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. చేర్యాల సీఐ శ్రీను ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టారు. అగ్నిగుండాల కార్యక్రమ నిర్వహణ అనంత రం సోమవారం మల్లన్న ఆలయంలో వీరశైవార్చకులు విజయోత్సవం, ఏకాదశ రుద్రాభిషేకం, జంగమార్చన తదితర పూజా కార్యక్రమాలు ఘ నంగా నిర్వహించారు. చివరివారం సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చి మొక్కుబడులు తీర్చుకున్న క్రమం లో శనివారం రూ.6.66లక్షలు, ఆదివారం రూ.54.96లక్షలు, సోమవారం సుమారు రూ.8 లక్షలుమేర బుకింగ్ ఆదాయం సమకూరిందని ఆలయ వర్గాలు తెలిపాయి.

ఎల్కతుర్తిలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు

స్థలాన్ని పరిశీలించిన అధికారులు
- అందుబాటులో 88 ఎకరాలు
- వెయ్యి మందికి ప్రవేశాలు

హనుమకొండ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : హనుమకొండ జిల్లా మెడలో మరో మణిహారం అలంకరణ కాబోతోంది. ప్రతిష్ఠాత్మకమైన ట్రిపుల్ ఐటీ ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు కానున్నది. హనుమకొండ ఇప్పటికే ఎడ్యుకేషన్ హబ్‌గా భాసిల్లుతోంది. ప్రతిష్ఠాత్మకమైన జాతీయ సాంకేతిక కళాశాల (ఎన్ఐటీ), కాకతీయ విశ్వవిద్యాలయం, పలు ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి. వీటికి ఈ ట్రిపుల్ ఐటీ ప్రాంగణం కూడా తోడుకానున్నది. రాజీవ్ గాంధీ సాంకేతిక వైజ్ఞానిక విశ్వవిద్యాలయం (ఆర్‌జీయూకేటీ)గా అనుబంధంగా తెలంగాణలో మరో రెండు కొత్త ప్రాంగణాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఇందులో ఒక దానిని హనుమకొండ జిల్లాలో ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇందుకు అవసరమైన కసరత్తు చేస్తోంది. ఈ మేరకు నిపుణుల కమిటీ సభ్యులైన బాసర ఆర్‌జీయూకేటీ ఇంచార్జి వీసీ ఆచార్య గోవర్ధన్, జేఎన్‌యూహెచ్ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య మంజూర్ హుస్సేన్ ఇటీవల రెవెన్యూ అధికారులతో కలిసి హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి బస్టాండ్‌కు కిలో మీటర్ల దూరంలోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలం అన్ని విధాలా అనుకూలంగా ఉన్నట్టు భావిస్తున్నారు. భవిష్యత్ అవసరాలకు మరో 40 ఎకరాలు అవసరమని కమిటీ సూచించినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో నాలుగు కొత్త ట్రిపుల్ ఐటీలను నెలకొల్పుతామని కాంగ్రెస్ పార్టీ గత శాసన సభ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నది తెలిసిందే. ఈ క్రమంలో గత సెప్టెంబరులో జరిగిన విద్యా సంస్కరణల మంత్రి వర్గం ఉప సంఘం సమావేశంలో రెండు ప్రాంగణాల ఏర్పాటుపై చర్చ జరిగింది. వీటిలో ఒకటి ఎల్కతుర్తిలో ఏర్పాటు చేయాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. మరొకటి మహబూబ్‌నగర్ , ఖమ్మం లేదా నల్గొండ జిల్లాలో ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

అందుబాటులో 88 ఎకరాల స్థలం:

ఎల్కతుర్తి మండల కేంద్రంలో బస్‌స్టాండ్ నుంచి ఒక కిలోమీటర్ దూరంలో సర్వేనెంబర్ 381లో ప్రస్తుతం 88 ఎకరాల ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్నట్టు తెలుస్తోంది. వాస్తవంగా ఈ సర్వే నెంబరులో 200 ఎకరాల భూమి ఉంది. ఇందులో సుమారు 100 ఎకరాల్లో భూమిలేని నిరుపేదలకు, ఎస్సీలకు పట్టాలు ఇచ్చారు. ఇంకా 100 ఎకరాలు మిగిలి ఉంది. ఇందులోనూ



బాసర ట్రిపుల్ ఐటీ ప్రాంగణం

చింతలపల్లి, ఎల్కతుర్తి గ్రామాలకు చెందిన కొందరు రైతులు చాలా కాలంగా సాగు చేసుకుంటున్నారు. భూములను తీసుకుంటే తమ జీవనోపాధి పోతుందనేది రైతుల ఆవేదన.

కుడా వెంచర్

కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కూడా ఇక్కడ వెంచర్ చేయాలని యోచిస్తోంది. ఈ మేరకు స్థల సేకరణకు ప్రభుత్వానికి లేఖ కూడా రాసింది. వరంగల్ నగర విస్తరణలో భాగంగా దాని చుట్టూర శాటలైట్ సిటీలను పెంపొందించాలనే ప్రణాళికలో భాగంగా కుడా ఎల్కతుర్తిలో ల్యాండ్ పూలింగ్‌కు కసరత్తు చేస్తోంది. రైతులతో సంప్రదింపులను కూడా జరుపుతోంది. వారి అంగీకరిస్తే వెంచర్ చేయడానికి అన్ని ఏర్పాట్లతో కుడా సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో ఇక్కడే ట్రిపుల్ ఐటీ ఏర్పాటు ప్రతిపాదన తెరమీదికి వచ్చింది. ట్రిపుల్ ఐటీ ఏర్పాటులో సహకారం అందించేందుకు కుడా కూడా సుముఖంగానే ఉంది. ఇక్కడ తమ వెంచర్లలో ట్రిపుల్ ఐటీకి కావలసిన స్థలం సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. దీంతో ఇక్కడ భూముల ధర పెరిగి వెంచర్లో భాగస్వాములైన రైతులకు ఆర్థికంగా మరింత లాభం సమకూరుతుందనేది కుడా ఆలోచన. స్థలం అందుబాటు విషయంలో ఎలాంటి ఇబ్బంది లేనందు వల్ల ట్రిపుల్ ఐటీ ఏర్పాటుకు ఇబ్బందులేమి ఉండబోవని తెలుస్తోంది. కాగా, ఎల్కతుర్తిలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటుకు మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టుదలతో ఉన్నట్టు తెలుస్తోంది.

కొత్త ప్రాంగణం అవసరం


ప్రస్తుతం బాసర ఆర్‌జీయూకేటిలో ఏటా 1500 మంది ప్రవేశాలు పొందుతున్నారు. ఫలితంగా ఆరేళ్ళ ఇంటిగ్రేటెడ్ కోర్సులోని 9 వేల మందికిపైగా విద్యార్థులతో ఆ ప్రాంగణం కిక్కిరిసిపోతుంది. దీనికితోడు ఇక్కడ కేవలం బీటెక్.. అదీ సాంప్రదాయ ఇంజనీరింగ్ కోర్సులు మాత్రమే ఉన్నాయి. వీటికి అదనంగా బీటెక్ బయో టెక్నాలజీ, బయో మెడికల్, బయోమెటిక్స్, ఫార్మా టెక్నాలజీ లాంటి ఇంజనీరింగ్, బయో సైన్స్ రెండింటి సమ్మేళనంతో మల్టీ డిసిప్లినరీ కోర్సులను ప్రవేశపెట్టాలని అధికారులు ప్రతిపాదించారు. ఈ ప్రాంగణం ఏర్పాటుకు రూ. 500 కోట్లు అవసరమవుతాయని తెలుస్తోంది. అయితే ఇటీవల బడ్జెట్‌లో ఆర్‌జీయూకేటీలకు ప్రభుత్వం రూ 35 కోట్లు కేటాయించినప్పటికీ, అనుబంధ ప్రాంగణాల ఏర్పాటుకు అవసరమైన నిధుల విడుదలకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. కొత్త ప్రాంగణం 2026-27 విద్యా సంవత్సరం నుంచి పని పని చేయడం ప్రారంభించే అవకాశం ఉంది.

ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు

ట్రిపుల్ ఐటీగా సుపరిచితమైన ఆర్‌జీయూకేటీ 2008 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చొరవతో ఏర్పాటయింది. ఇందులో ఆరు సంవత్సరాల బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ విద్యను అందిస్తారు. ఇంటర్మీడియట్, డిగ్రీకి సమానమైన రెండేళ్ల ప్రీ యూనివర్సిటీ కోర్సుతో పాటు ఇంజనీరింగ్ కోర్సులో నాలుగేళ్ల డిగ్రీ కోర్సు ఉంటుంది. ఇందులో పోస్టు గ్రాడ్యుయేట్ మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ కోర్సులను కూడా అందిస్తారు. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఇంజనీరింగ్‌లో బోధన, పరిశోధన విభాగంలో ప్రత్యేకించిన స్వయం ప్రతిపత్తి సంస్థల పరిధిలోకి ఎల్కతుర్తి ట్రిపుల్ ఐటీ ప్రాంగణం వస్తుంది.

ఏర్పాటయ్యే విభాగాలు

కెమికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్, బిజినెస్ మేనేజ్‌మెంట్, గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం విభాగాలు ఇందులో ఉంటాయి. ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో టీ హబ్ సెంటర్, ఆధునాతన కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఏర్పాటు చేయడంతో పాటు ఇందులో చదువుకునే ప్రతీ విద్యార్థికి ల్యాప్‌టాప్‌లు అందజేస్తారు. ఆధునాతన తరగతులను ఏర్పాటు చేస్తారు. ఇందులో చేరడానికి ఎటువంటి ప్రవేశ పరీక్ష ఉండదు. పదవ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన వారిని ప్రతిభ ఆధారంగా తీసుకుంటారు. ఆర్‌జీయూకేటీ కింద ప్రస్తుతం తెలంగాణ ఆంధ్రలో మూడు ప్రాంగణాలు ఉన్నాయి. ఏపీలో శ్రీకాకుళం, ఇడుపులపాయ, నూజివీడులో తెలంగాణలో ఆదిలాబాద్ జిల్లా బాసరలో పని చేస్తున్నాయి. ఈ ట్రిపుల్ ఐటీ ప్రాంగణాల వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది. ఉచితంగా ఐఐటీ విద్య అందుతుంది. కొత్తగా ఏర్పాటయ్యే క్యాంపస్‌లో వివిధ ఆధునాతన ఐటీ కోర్సుల్లో వెయ్యి సీట్లు అందుబాటులో ఉంటాయి.



క్షయ నిర్మూలనకు సమష్టి కృషి చేయాలి



ములుగులో అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో గోపాల్‌రావు

ములుగు కలెక్టరేట్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): క్షయ వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలని డీఎంహెచ్‌వో గోపాల్‌రావు పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సంద ర్భంగా సోమవారం ములుగులోని ఏరియా ఆస్పత్రి ఆవరణలో ఆయన అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా వైద్యులు, సిబ్బంది నినాదాలు చేస్తూ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో జరిగిన సమావేశంలో డీఎంహెచ్‌వో పాల్గొని మాట్లాడారు. గ్రామస్థాయిలోని ప్రజలకు క్షయవ్యాధి వ్యాప్తి, వ్యాధి నిర్ధారణ, వ్యాధికి చికిత్స పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. క్షయ వ్యాధి కలిగిన వ్యక్తి ఒక సంవత్సరానికి పదిమందికి వ్యాధిని వ్యాప్తి చేయగలడని, గాలి ద్వారా వ్యాపిస్తుందని అన్నారు. జ్వరం, ఛాతినొప్పితో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడటం, బరువు తగ్గడం, తదితర లక్షణాలు ఉన్నట్లయితే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేసుకోవాలని అన్నారు. త్వరగా వ్యాధి నిర్ధారణ, చికిత్స అం దించినట్లయితే వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని పేర్కొన్నారు. క్షయ వ్యాధి ఉన్న రోగి దగ్గినప్పుడు రుమాళ్లను కాని, చేతులను కాని అడ్డంగా పెట్టుకోవాలని, పొగతాగడం, అల్కహాల్ సేవించడం వంటివాటికి దూరంగా ఉండా లన్నారు. గ్రామస్థాయిలో పనిచేస్తున్న ఆశా కార్యక ర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, పర్యవేక్షకులు, ప్రాథ మిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధి కారులు, జిల్లా ప్రధాన ఆస్పత్రి నిపుణులు టీం వర్క్ స్ఫూర్తితో పనిచే యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ జగదీశ్, వివిధ విభాగాల వైద్యులు రాధిక, అనిల్, శ్రవణ్‌కుమార్, ప్రేమ్‌సింగ్, ప్రసాద్, డెమో సంపత్, అసిస్టెంట్ మలేరియా అధికారి దుర్గారావు, సామాజిక హెల్త్ ఆఫీసర్‌లు పూర్ణ, సంపత్‌రావు, ప్రోగ్రాం సూపర్‌వైజర్లు సురేష్‌బాబు, వెంకటరెడ్డి, క్షయవ్యాధి ప్రోగ్రాం కోఆర్డినేటర్లు సమ్మయ్య, రాజు, రమేష్, చంద్రమౌళి, సూపర్‌వైజర్లు దేవేందర్, నిర్మల, మేరీ, ఆరోగ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులు.. ర్యాలీలు

మంగపేట (ఆంధ్రజ్యోతి): క్షయ వ్యాధి నిర్మూలనపై మండలంలోని చుంచుపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది వైద్యా. దికారి యమున ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. క్షయ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

• మహదేవపూర్ (ఆంధ్రజ్యోతి) : మహదేవపూర్ ప్రభుత్వ కళాశాలలో క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు జరిగింది. జంతుశాస్త్ర అధ్యాపకుడు పోరిక రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్థులు తుమ్మినా, దగ్గినా గాలి ద్వారా వైరస్ ఇతరులకు వ్యాప్తి చెందుతుం దన్నారు. దీనిపై జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, వేముల రమేష్, మాధవి, శాఖమూరి రవీందర్, రమేష్, రాజేందర్, డాక్టర్ రజిత, మున్నయ్య, పరశురాములు, రవీందర్, మాధురి, రమ్య, అధ్యాపకేతర సిబ్బంది శ్రీధర్, రవీందర్, కరీంబీ, శివ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

• వాజేడు (ఆంధ్రజ్యోతి): ప్రపంచ క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలకేంద్రంలో వైద్యులు, సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక వైద్యాధికారి మహేందర్ మాట్లాడుతూ క్షయవ్యాధి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండి ఛాతీనొప్పి, తెమడలో రక్తం వచ్చినా, సాయంత్రం పూట జ్వరం వచ్చినా, చెమటలు పట్టినా, బరువు తగ్గినా తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి క్షయవ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మధుకర్, యోషిత, జ్ఞనస, హెచ్ఈవో వేణుగోపాలకృష్ణ, హెచ్ఎస్ కోటిరెడ్డి, పీహెచ్‌సీ నోడల్ పర్సన్ శేఖర్, సిబ్బంది తిరుపతి, నాగేంద్రకుమారి, సత్యానాగవేణి, అనూష, ఛాయాదేవి, రాజేశ్వరి, కన్యాకుమారి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 210 చలివేంద్రాల ఏర్పాటు



జాకారంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం

ములుగు కలెక్టరేట్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో 210 చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి దేవ్‌రాజ్ సోమవారం తెలిపారు. మండుతున్న ఎండల్లో ప్రజ లు తమ అవసరాల నిమిత్తం బయటకు వెళ్లినప్పుడు తాగునీటికి ఇబ్బంది పడకుండా చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. చలివేంద్రాలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా మూగజీవులు, పక్షులు, కోతుల కోసం ప్రత్యేకంగా నీటితొట్లు, ప్లాస్టిక్ టబ్‌లు మొత్తం 360 ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

28న రామప్ప హుండీల లెక్కింపు

వెంకటాపూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామప్ప రామలింగేశ్వరస్వామి దేవస్థానం హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని ఈనెల 28న నిర్వహించనున్నట్లు అలయ ఈవో బిల్ల శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు హుండీల్లో వేసిన కానుకలను ఉదయం 11 గంటలకు దేవస్థానం ఆవరణలో లెక్కించనున్నట్టు తెలిపారు.

రాయితీపై వ్యవసాయ పరికరాలు

వెంకటాపూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద మండలంలోని మహిళా రైతులకు 50 శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలు మంజూరయ్యాయని జిల్లా మండల వ్యవసాయ అధికారి మాదూరి శైలజ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు బ్యాటరీ స్ప్రేయర్లు, రెండు పవర్ స్ప్రేయర్లు, బండ్ ఫార్మర్, ఒక సీడ్‌డ్రిల్, ఒక రోటవేటర్, ఒక ట్రాక్టర్ మంజూరయ్యాయని పేర్కొన్నారు. అర్హులైన మహిళా రైతులు పట్టా పాస్‌బుక్, ఆధార్, ఫొటో, దరఖాస్తు ఫారంతో మండల ఏఈవోను సంప్రదించాలని ఆమె సూచించారు.

కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలి

వెంకటాపురం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు వండిపెడుతున్న కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరుతూ మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణకు మధ్యాహ్న భోజన వర్కర్స్ సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా యూనియన్ నాయకురాలు సమ్మక్క మాట్లాడుతూ ప్రతి విద్యార్థికీ మెనూచార్జీ రూ.25 చెల్లించాలని, కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని, వంట కార్మికులను తొలగించకుండా జీవో విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులు అందించాలని డిమాండ్ చేశారు. ఈనెల 26న హైదరాబాద్‌లో జరిగే ధర్నాలో వంట కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు.

పోలీసులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి : ఎస్పీ



బాధితుల సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ

కృష్ణకాలనీ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పోలీసులు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ సేవలందించాలని భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజాదివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి మొత్తంగా 21 మంది తమ సమస్యలను ఎస్పీకి విన్నవించారు. దీంతో ఆయా ఠాణాల పోలీస్ అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి కేసుపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఠాణాకు వచ్చే బాధితుల సమస్యలను ఓపిగ్గా విని వెంటనే పరిష్కార మార్గాలు చూపాలన్నారు.

కాలనీ వాసులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న రాజ్‌కుమార్

కృష్ణకాలనీ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 280 సర్వే నెంబర్‌లో పేదలు గుడిసెలు వేసుకొని నివాసముంటున్న భగత్‌సింగ్ కాలనీవాసులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రావినారాయణరెడ్డి భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దాదాపు మూడు సంవత్సరాలుగా పేదలు ఇళ్లు లేకుండా గుడిసెల్లో నివాసముంటున్నారన్నారు. వారికి ఇందిరమ్మ ఇంటి పథకం కింద ప్రతి ఒక్కరికీ రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో సైతం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గుడెసె వాసులకు ఇళ్లు ఇవ్వాలని మాట్లాడారని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్, గురిజాల సుధాకర్‌రెడ్డి, నేరేళ్ల జోసఫ్, యాకుబ్, బౌతు కమాకర్, ముద్దమల్ల రామకృష్ణ, కరుణాకర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

మహాముత్తారం, మార్చి24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మాదారం పంచాయతీ కార్యదర్శిపై రాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. విధుల పట్ల ఆయన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాసరావు, ప్రభుత్వ వైద్యుడు సందీప్‌రావు, ఏవో అనుషా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరాణి, ఏఈవో శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

27న చిట్యాల సంతకు వేలం

చిట్యాల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నిర్వహించే కూరగాయలు, పండ్లు ఇతర వ్యాపార సంత వేలంపాటను ఈనెల 27న గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జీపీ స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలోని వారు ఇందులో పాల్గొనాలని సూచించారు. వచ్చే నెల 1 నుంచి 2026 మార్చి 31 వరకు టెండరు కాలపరిమితి ఉంటుందని పేర్కొన్నారు.

వాటర్ షెడ్ యాత్రను విజయవంతం చేయాలి : కలెక్టర్ రాహుల్ శర్మ



కలెక్టరేట్‌లోబయోమెట్రిక్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి కలెక్టరేట్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఈనెల 29న జిల్లాలో నిర్వహించే వాటర్‌షెడ్ యాత్రను విజయవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ వాటర్ యాత్రపై సమీక్షించారు. నీటి పరిరక్షణ, సాగునీటి వనరుల పునరుద్ధరణ లక్ష్యంగా చేపట్టిన ఈనెల 22 నుంచి ప్రారంభమై వాటర్ షెడ్ యాత్ర ఈనెల 29న మన జిల్లాలో పలిమెల, రేగొండ, మల్హర్ మండలాలల్లోని రెండు గ్రామాల చొప్పున సాగుతుందన్నారు. నీటి నిల్వలను మెరుగుపర్చుకోవడం, భూగర్భ జలాలలను రీచా ర్జ్ చేయడం, రైతులకు నీటి సౌకర్యం అందించడమే వాటర్ షెడ్ యాత్ర ప్రధాన ఉద్దేశమన్నారు. ఈయాత్రలో వ్యవసాయ, విద్యా, పంచాయతీరాజ్, ఉద్యాన, భూగ ర్భ, నీటి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ ప్రకారమే సిబ్బంది వేతనాలు

బయోమెట్రిక్ హాజరు ప్రకారమే సిబ్బందికి వేతన చెల్లింపులు చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం ఏర్పాటుచేసిన బయోమెట్రిక్ హాజరు పరికరాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమయపాలన మరింత క్రమబద్ధంగా ఉండేలా బయోమెట్రిక్ హాజరు విధానాన్ని కచ్చితంగా అమలుచేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ అన్ని శాఖల ఉద్యోగులు ఉదయం, సాయంత్రం నిర్దేశిత సమయం ప్రకారం బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలన్నారు. ఉద్యోగులు సమయపాలన పాటించడం వల్ల ప్రజలకు మరింత పారదర్శకత సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి వినతులను పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ మహేందర్‌జీ

ములుగు కలెక్టరేట్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రజలు వివిధ సమస్యలపై ప్రజావాణిలో సమర్పించిన వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సీహెచ్.మహేందర్‌జీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం జరగ్గా ఆయన ప్రజల నుంచి 27 వినతులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినతులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ఆర్డీవో వెంకటేష్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

లక్నవరం ముంపు గ్రామాలకు

ఎస్సారెస్పీ నీరు అందించాలని వినతి

ములుగు మండలంలోని లక్నవరం ముంపు గ్రామాలైన రాయినిగూడెం, పంచోత్కులపల్లి, కొత్తూరు, దుబ్బగూడెం, పెగడపల్లి, లాలాయిగూడెం, జగ్గన్నగూడెం, అంకన్నగూడెం, సర్వాపూర్, కన్నాయిగూడెంలోని పంట పొలాలకు ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్డీ.అమ్జద్‌పాషా ఆధ్వర్యంలో నాయకులు, రైతులు సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సీహెచ్.మహేందర్‌జీకి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా అమ్జద్‌పాషా మాట్లాడుతూ లోతట్టు గ్రామాల్లో సుమారు 4వేల ఎకరాల్లో వరి, మొక్కజొన్న పంటలను రైతులు సాగు చేస్తున్నారని, సక్రమంగా నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈవిషయంలో ప్రభుత్వం, నీటిపారుదలశాఖ అధికారులు జోక్యం చేసుకుని ఆయా పంటలకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా 20రోజులపాటు సాగునీటిని అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు, రైతులు తవిటి నారాయణ, మంకిడి కృష్ణ, సాంబయ్య, పోతయ్య, పాపయ్య, నాగయ్య, దబ్బకట్ల సాంబయ్య, చెరుకుల రాజు, ధనసరి సాంబయ్య, తవిటి సమ్మయ్య, స్వామి, వంక సురేష్, పోశాలు, రాజేందర్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి : బీజేపీ

కాటారం, మార్చి24 (ఆంధ్రజ్యోతి): రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు బీజేపీ నాయకులతో కలిసి తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. సన్న వడ్లు అమ్మిన చాలామంది రైతులకు ఇంకా బోనస్ డబ్బులు ఖాతాల్లో మలకాలేదని వెంటనే వాటిని జమచేయాలన్నారు. ప్రభుత్వం కౌలు రైతులకు సంబంధించి రైతు భరోసా విధివిధానాలను ప్రకటించాలన్నారు. రైతులకు పెట్టుబడి సాయం వెంటనే ఖాతాల్లో వేయాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రైతులకు పనిముట్లు, యంత్రాలు అందించాలన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొమ్మన భాస్కర్‌రెడ్డి, నాయకులు జిల్లెల్ల శ్రీశైలం, బొంతల రవి, ఆత్మకూరి స్వామి, సదానందం, అశోక్‌రెడ్డి, కోటన్న తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాన్ని నిర్మిద్దాం : బీఎస్పీ

భూపాలపల్లిటౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మహనీయులు కలలుగన్న బహుజన రాజ్యాన్ని నిర్మించేందుకు బహుజనులంతా ఏకం కావాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పొన్నం భిక్షపతిగౌడ్ పిలుపునిచ్చారు. భూపాలపల్లి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి వేల్పుగొండ మహేందర్ అధ్యక్షన సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భిక్షపతిగౌడ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను ఏకం చేస్తూ రాష్ట్రంలో రాజ్యాధికారాన్ని తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈసారి బీఎస్పీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షుడిగా కొయ్యడ దామోదర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మేకల ఓంకార్, నాయకులు బుర్రి కుమారస్వామి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాల పరిశీలన

మహాముత్తారం, మార్చి24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలను తహసీల్దార్ డి.శ్రీనివాస్, ప్రభుత్వ వైద్యుడు సందీప్‌రావు సోమవారం సందర్శించారు. వంట గదిని పరిశీలించి భోజనం నాణ్యతను పరిశీలించారు. ఎండా కాలం దృష్ట్యా విద్యార్థినులు పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని, ఆఆరోగ్య పరమైన సమస్యలుంటే వైద్యుడిని సంప్రదించాలని సిబ్బందికి సూచించారు.

మల్లయ్యకు ఉత్తమ సేంద్రియ రైతు పురస్కారం



పురస్కారం అందుకుంటున్న మల్లయ్య

ములుగు కలెక్టరేట్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లాకేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు చల్లగురుగుల మల్లయ్య ఉత్తమ సేంద్రియ రైతు పురస్కారం అందుకున్నారు. ఆదివారం హనుమకొండలో జరిగిన అవగాహన సదస్సులో భూపాలపల్లి వ్యవసాయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిరికొండ తిరుపతిరావు, విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త ఎల్.జల పతిరావు, ఉమ్మడి వరంగల్ జిల్లాప రిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, తదితరులు మల్లయ్యను శాలువాలతో సత్కరించి పురస్కారాన్ని అందజేశారు. మల్లయ్య ఏవిధమైన రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడకుండా సహజ సేంద్రియ పద్ధతిలో తనకున్న ఎకరం పొలంలో 15 రకాల దేశవాళి వరి వంగడాలను అభివృద్ధి చేసినందుకు ఈ పురస్కారం లభించింది.

జోరుగా మట్టి అక్రమ వ్యాపారం



పులిచెరుకుంట చెరువులో మట్టి తవ్వకాలు

మహాముత్తారం, మార్చి24(ఆంధ్రజ్యోతి): మండలంలో మట్టి అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది. టిపారుదల శాఖకు చెందిన చెరువుల్లో అక్ర మంగా మట్టిని జేసీబీ సహాయంతో తవ్వి టాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. యామన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధి గడ్డగూడెం సమీపంలోని పులిచేరుకుంట చెరువుతోపాటు నిమ్మగూడెం చెరవుల్లో జోరుగా తవ్వకాలు సాగుతున్నాయి. ట్రాక్టర్లలో మంటిని నింపి ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటున్నారు. ఇంత జరుగు తున్నా సంబందిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా అను మానాలు వ్యక్తమ వుతున్నాయి. రెండు రోజులుగా సుమారు 1,500 టిప్పుల మట్టిని రూ. 500 చొప్పు న అక్రమార్కులు విక్రయించినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా చెరువుల్లో మట్టి తవ్వకాలతో ఏర్పడ్డ గుంతలో పడి గత సంవత్సరం మహాముత్తారం ఊరకుంటలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మట్టి తవ్వకాలపై నీటిపారు దల శాఖ డీఈ రవిచంద్రను వివరణ కోరగా తమ సిబ్బందిని పంపించి దీనిని అడ్డుకుంటామన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు యువత దూరంగా ఉండాలి

తాడ్వాయి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అసాంఘిక కార్యకలాపాలకు యువత దూరంగా ఉండాలని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ సమ్మక్క బాలుర విద్యార్థి నిలయంలో వనవాసీ కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మాస వర్గ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యువత దేశ భద్రతకు తోడ్పడాలన్నారు. సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, మారకద్రవ్యాలు, గుడుంబా నియంత్రణ, సెల్‌ఫోన్ వాడకంపై నియంత్రణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గిరిజన గ్రామాల్లో కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించొద్దని తెలికుండా వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రాంత సంఘటన మంత్రి వేముక అంజనేయులు, జిల్లా సంఘటన మంత్రి నూనె రాజు, నిలయ ప్రముఖ్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ముమ్మరంగా సోదాలు

మారకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి మండలంలో తనిఖీలు చేపట్టారు. స్నిపర్ డాగ్‌తో మండల కేంద్రంలో వాహనాలు, దుకాణాలను ముమ్మరంగా సోదాలు చేశారు. మారకద్రవ్యాలను ఎవరైనా అమ్మినా, కొనుగోలు చేసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరాఉ.

బోన్‌ఫిక్స్ విక్రయిస్తున్న మహిళపై కేసు

ఏటూరునాగారం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): బోన్ ఫిక్స్ విక్రయిస్తున్న మహిళను ఏటూరునాగారం పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. ఎస్సై తాజొద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. టైర్లకు పంక్చర్లు అతికించేందుకు ఉపయోగించే బోన్‌ఫిక్స్‌ను పలువురు విద్యార్థులు, యువకులు మత్తు పదార్థంగా తీసుకుంటున్నారు. మండల కేంద్రంలోని బొడ్రాయి ప్రాంతాలోని కంగన్ హాల్ వ్యాపారం నిర్వహిస్తున్న భట్టు సుజాత అనే మహిళ కొన్ని రోజులుగా బోన్‌ఫిక్స్‌ను విక్రయిస్తూ విద్యార్థులు, యువతను మత్తుకు బానిసలుగా మారుస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఆమెపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం

పీఏసీఎస్ చైర్మన్ సంపత్

తాడ్వాయి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని తాడ్వాయి మండలం సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ భవనంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాటాపూర్ గ్రామానికి చెందిన సంఘం డైరక్టర్ ఇందారపు లాలయ్యతో పాటు మరికొందరు పీఏసీఎస్ పాలకవర్గంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతుల ధాన్యం కొనుగోలులో కమీషన్లు కాజేశారని చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని అన్నారు. ఇలాంటి దుష్ప్రచారానికి పాల్పడే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

మంగపేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ. 3 కోట్ల 60 లక్షలతో రాజుపేట, తిమ్మంపేటలో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంత్రి ధనసరి సీతక్క ఆదేశాలతో కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మైల జయరామిరెడ్డి, కారుపోతుల నర్సయ్యగౌడ్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, కొంకతి సాంబశివరావు ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

'వన్ నేషన్.. వన్ ఎలక్షన్'ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : బీజేపీ

మంగపేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఒక దేశం, ఒక ఎన్నిక అంశాన్ని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భరతపురం నరేష్ అన్నారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్ ప్రాముఖ్యతపై పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచారం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. మంగపేటలోని బీజేపీ కార్యలయంలో పార్టీ మండల అధ్యక్షుడు రావుల జానకీరావు అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో నరేష్ మాట్లాడారు. వివిధ రాష్ట్రాల్లో వేర్వేరుగా ఎన్నికలు జగడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఒక దేశం, ఒక ఎన్నిక విధానం అన్ని విధాలుగా ప్రయోజనకరమన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు లోడే శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు రామిడి సురేష్, వెంకట్‌రెడ్డి, యర్రంగారి వీరన్‌కుమార్, రామగాని నరేందర్, బూర సుధాకర్‌గౌడ్, తంతరపెల్లి రామకృష్ణ, ఎర్రావుల నర్సమ్మ పాల్గొన్నారు.

సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

చిట్యాల మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లను అందజేయనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని మహిళా రైతులకు రోటవేటర్లు (2), పవర్ స్ప్రేయర్లు(5), బ్యాటరీ స్ప్రేయర్లు (4), కల్టివేటర్లు (2) వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నట్టు పేర్కొన్నారు. అర్హులైన మహిళా రైతులు భూమి పట్టాపాసు పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్, దరఖాస్తు ఫారంను ఈనెల 26లోపు సంబంధిత ఏఈవోలకు అందించాలని కోరారు.

● టేకుమట్ల, (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రైతులు సబ్సిడీపై యంత్ర పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ మండల అధికారి కల్యాణి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లు, యంత్రాలను సబ్సిడీపై అందజేస్తోందని తెలిపారు. అర్హులైన మహిళా రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తు ఫారంతో పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ జతచేసి వ్యవసాయాధికారికి అందజేయాలని పేర్కొన్నారు.